క్లుప్తంగా

సప్తాహం ప్రారంభం

తానూరు:శ్రీరామనవమిని పురస్కరించుకుని మండలంలోని హంగిర్గా రామాలయం ఆవరణలో గురువారం అఖండ హరినామ సప్తాహం ప్రారంభమైంది. గ్రామానికే చెందిన లక్ష్మణ్ అప్పా పూజలు చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఉదయం జ్ఞానేశ్వరి పారాయణం, మధ్యాహ్నం భజన, రాత్రి కీర్తన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. సర్పంచ్ బాలాజీ, పోశెట్టి, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

దుకాణాలు తొలగింపు

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని బైల్‌బజార్ సమీపంలో అక్రమంగా ఏర్పాటు చేసిన దుకాణాలను గురువారం పోలీసుల సహకారంతో మున్సిపల్ సిబ్బంది తొలగించారు. రోడ్డుకు ఇరువైపులా అక్రమంగా దుకాణాలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించా రు.

పందుల యజమానులతో సమావేశం

ఖానాపూర్: పట్టణంలోని ఎరుకలవాడకు చెందిన పందుల యజమానులతో మున్సిపల్ చైర్మన్ రాజేందర్ గురువారం సమావేశం నిర్వహించారు. పట్టణంలో పెరుగుతున్న పందులతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని.. వెంటనే వాటిని ఖానాపూర్ నుంచి తరలించాలని సూచించారు. ఈసందర్భంగా ప లువురు పందుల యజమానులు వాటిని తరలిస్తామని సంతకాలతో కూడిన తీర్మానపత్రాన్ని చైర్మన్,కమిషనర్ రత్నాకర్‌రావుకు అందజేశారు. పోషన్న, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

నీటిని ఒడిసి పట్టాలి



ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

కుంటాల: భవిష్యత్ తరాలకు ఇబ్బంది రాకుండా నీటిని వృథా చేయకుండా ఒడిసి పట్టుకోవాలని పలువురు పేర్కొన్నారు. మండలంలోని పెంచికల్‌పాడ్ ప్రాథమిక పాఠశాలలో గురువారం ప్రపంచ జల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వీధుల్లో ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎల్లన్న, ఉపాధ్యాయులు ఉమారాణి, మానస, ప్రియాంక, రిలయన్స్ కోఆర్డినేటర్ సుధాకర్ ఉన్నారు.

చిరుధాన్యాలతో ఆరోగ్యం

లక్ష్మణచాంద: చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని పలువురు పేర్కొన్నారు. గురువారం మండలంలోని అన్ని గ్రామాల అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ పక్షాడ వారోత్సవాలు చేపట్టారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలకు చిరుధాన్యాల ప్రాముఖ్యతను వివరించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భాగ్యవతి, టీచర్లు వెంకటలక్ష్మి, లలిత, భాగ్యలక్ష్మి, సునీత, పద్మ, లావణ్య, గంగామణి తదితరులు పాల్గొన్నారు.

సాయం అందించిన ఎమ్మెల్సీ

దస్తురాబాద్: మండలంలోని భూత్కూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త భీమగౌడ్ కుమారుడు పవన్ అనారోగ్యంతో మృతి చెందాడు. గురువారం బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పరామర్శించి రూ.పదివేల సాయం అందించారు. వారి వెంట బీర్‌పూర్ ఎంపీపీ రమేశ్, అల్లిపూర్ మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, నర్సయ్య తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న తనిఖీ

ఖానాపూర్: మండలంలో ఉపాధిహామీ పథకంలో 2019 నుంచి 2022 మార్చి వరకు చేపట్టిన పనులపై సామాజిక తనిఖీ బృందాల ఆధ్వర్యంలో ముమ్మరంగా తనిఖీలు కొనసాగుతున్నాయి. గ్రామాల వారీగా బ్లాక్ రిసోర్స్‌పర్సన్, విలేజ్ రిసోర్స్ పర్సన్లు పనిప్రాంతాలు పరిశీలించి కొలతలు తీసుకోవడంతోపాటు కూలి డబ్బులు వచ్చిన విషయమై లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి విచారణ చేస్తున్నారు. ప్రధానంగా కందకాల పనులు, కంపోస్టుషెడ్లు, పంట కల్లాలు, ఇంకుడుగుంతలు, మొక్కలు, ప్లాంటేషన్ పనులపై తనిఖీలు చేపడుతున్నారు.

'రూం టు రీడ్ లర్నింగ్' ప్రారంభం



విద్యార్థులతో ఉపాధ్యాయులు

తానూరు: మండలంలోని ఏల్వి ప్రాథమిక పాఠశాలలో గురువారం రూం టు రీడ్ లర్నింగ్ కార్యక్రమం ప్రారంభించారు. ప్రధానోపాధ్యాయుడు లక్ష్మీకాంత్ సండే మాట్లాడుతూ గ్రంథాలయంలో విద్యార్థులకు అన్ని రకాల పుస్తకాలను అందుబాటులో ఉంచామని.. విరామ సమయంలో వచ్చి చదుకోవాలన్నారు. కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం భూమన్న యాదవ్, ఎస్‌ఎంసీ చైర్మన్ సాయినాథ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పోతారెడ్డి, సుదర్శన్, కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యాయులు సుధాకర్, గీత, హరీశ్ పాల్గొన్నారు.

హ్యాట్రిక్ కొడదాం..!

- పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- ప్రజాప్రతినిధులు అందుబాటులో ఉండాలి
- మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి
- ఎన్నికలకు సమాయత్తం కావాలి
- జిల్లా ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ గంగాధర్
- నర్సాపూర్(జి)లో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం



కలిసికట్టుగా అభివాదం చేస్తున్న మంత్రి, జెడ్పీచైర్‌పర్సన్, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు

నర్సాపూర్(జి): ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించేలా కృషిచేయాలని రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. పార్టీ కార్యకర్తల బాగోగులు తెలుసుకోవడంతోపాటు ఎన్నికలకు సమాయత్తంగా సమ్మేళనాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ వి.గంగాధర్‌గౌడ్ పేర్కొన్నారు. జిల్లాలో బీఆర్ఎస్ తొలి ఆత్మీయ సమ్మేళనం నర్సాపూర్(జి) మండలకేంద్రంలో గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ బీఆర్ఎస్ తొమ్మిదేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. 24 గంటల ఉచిత కరెంట్, రైతుబంధు, రైతుబీమా, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో అమలులో లేవన్నారు. మహారాష్ట్ర రైతులు తమ గ్రామాలను తెలంగాణలో కలపాలని అనేకసార్లు కోరారని గుర్తుచేశారు. నర్సాపూర్(జి) మండల కేంద్రానికి ప్రభుత్వ ఆసుపత్రి, కస్తూరిబా పాఠశాల, దేవాలయాలకు నిధులు మంజూరు చేశామన్నారు. ముథోల్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు విఠల్‌రెడ్డి మాట్లాడుతూ అందరి భాగస్వామ్యంతో వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం సాధించేలా ప్రతీ కార్యకర్త పనిచేయాలని సూచించారు.

దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి..

పార్టీ పటిష్టత కోసం నిరంతరం శ్రమించే కార్యకర్తలకు అండగా ఉంటామని, రాజకీయంగా వారికి భరోసానివ్వడానికే సీఎం కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆత్మీయ సమ్మేళనాలు ఏర్పాటు చేశారని జిల్లా ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ వి.గంగాధర్‌గౌడ్ అన్నారు. రానున్న ఎన్నికలకు కార్యకర్తలను సమాయత్తం చేయడంతోపాటు ప్రజాసంక్షేమం, అభివృద్ధి పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లేలా సమ్మేళనాలు ఉపయోగపడతాయన్నారు. అభ్యర్థులే కరువైన బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు బీఆర్ఎస్‌ను బలహీన పరిచేందుకు కుట్రలు చేస్తున్నాయన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వారి కుట్రలను, దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విఠల్, జెడ్పీ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే నల్లా ఇంద్రకరణ్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు వెంకట్రాంరెడ్డి, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ ఎర్రవోతు రాజేందర్, నిర్మల్ మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్, ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మన్ ధర్మాజీ రాజేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్లు చిలుక రమణ, ఆశ్రితరెడ్డి, బీఆర్ఎస్ మండల కన్వీనర్ పాపెన్ రాజేశ్వర్, నాయకులు అల్లోల గౌతంరెడ్డి, సురేందర్‌రెడ్డి, ఎంపీపీ కొండ్రరేఖ, జెడ్పీటీసీ సభ్యుడు చిన్న రామయ్య, సర్పంచ్ రాంరెడ్డి, ఎంపీటీసీ మల్లేశ్, కోఆప్షన్ మెంబర్ ఫసి, వార్డు సభ్యులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మంత్రి కాన్వాయ్ అడ్డుకున్న బీజేపీ నేతలు

ఆత్మీయ సమ్మేళనానికి వస్తున్న మంత్రి కాన్వాయ్‌ని బీజేపీ నాయకులు అడ్డుకున్నారు. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీపై మంత్రి వ్యాఖ్యలను నిరసిస్తూ వాహనాలకు బీజేపీ నాయకులు అడ్డుగా వచ్చారు. వెంటనే పోలీసులు వారిని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఇదిలా ఉండగా సమ్మేళనంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో పార్టీ బ్యాడ్జీలు పెట్టించడం చర్చనీయాంశమైంది. స్థానిక పాఠశాల నుంచి వారిని తీసుకువచ్చినట్లు తెలిసింది. ఈవిషయం మీడియా దృష్టికి రావడంతో విద్యార్థులను పంపించారు.

కాన్వాయ్‌ని అడ్డుకున్న వ్యక్తులపై కేసు

బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి హాజరవుతున్న ఎమ్మెల్సీ గంగాధర్‌గౌడ్ కాన్వాయ్‌ని అడ్డుకున్న బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పాకాల గీత తెలిపారు. ఎమ్మెల్సీ కారు డ్రైవర్ మేకల గంగాదాస్ చేసిన ఫిర్యాదు మేరకు బీజేపీకి చెందిన కోస్ల దేవేందర్, చిన్నోళ్ల ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీకి చెందిన సవీన్‌పై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి



భైంసాలో నివాళులర్పిస్తున్న తపస్ నాయకులు

భైంసాటౌన్: మహనీయులను ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు సాగాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు వాగ్మారే మహేందర్ అన్నారు. గురువారం పట్టణంలోని భగత్‌సింగ్ చౌరస్తాలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ చిత్రపటాలకు నివాళులర్పించారు. జిల్లా ఉపాధ్యక్షులు వాగ్మారే ఆకాశ్, గంగరాజు, శంకర్, సాయికృష్ణ, అరవింద్ పాల్గొన్నారు.

దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలని తపస్ నాయకులు అన్నారు. గురువారం భైంసాలోని ఆ శాఖ కార్యాలయలో షహీద్ దివస్‌ను పురస్కరించుకుని భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ చిత్రపటాలకు నివాళులర్పించారు. తపస్ జిల్లా అధ్యక్షుడు నవీన్‌కుమార్, గౌరవాధ్యక్షుడు జి.రాజేశ్వర్, ధీరజ్ కులకర్ణి, గంగాధర్, చంద్రప్రకాశ్, ఆర్.రాజేశ్వర్, సాయన్న, విఠల్‌రెడ్డి, జి.నవీన్ తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో గురువారం భగత్‌సింగ్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి సీపీఐ జిల్లా కార్యదర్శి విలాస్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఉన్నారు.

కుంటాల: మండలంలోని ఆయా గ్రామాల్లో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ చిత్రపటాలకు నివాళులర్పించి.. వారి సేవలను గుర్తు చేసుకున్నారు.

ముథోల్: మండల కేంద్రంలోని రవీంద్ర ఉన్నత పాఠశాలలో గురువారం భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ వర్ధంతి నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన ఉదయ్‌కుమార్ మహనీయుల త్యాగాలను విద్యార్థులకు వివరించారు. కరస్పాండెంట్ రాజేందర్, ఉపాధ్యాయులు ఉన్నారు.

దస్తురాబాద్: మండలంలోని బుట్టాపూర్‌లో, గోడీసిర్యాల ప్రాథమిక ఉన్నత పాఠశాలలో గురువారం భగత్‌సింగ్ వర్ధంతి నిర్వహించారు. ఉపాధ్యాయులు విజయ్‌కుమార్, రాధిక, మల్లేశ్, శైలేందర్, తిరుపతి, రాజేశ్వర్, శంకర్, నరేశ్, గంగన్న పాల్గొన్నారు.

కార్పొరేట్‌కు దీటుగా సర్కారుబడులు

- ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్



చిన్నారులతో కలిసి డిజిటల్ పాఠాలు వీక్షిస్తున్న ఎమ్మెల్యే రేఖానాయక్, డీఈవో రవీందర్‌రెడ్డి

దస్తురాబాద్: కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా సర్కారుబడుల్లో సౌకర్యాలు కల్పిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దేనని ఎమ్మెల్యే రేఖానాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో మన ఊరు–మనబడి కింద రూ.8,77,265 నిధులతో చేపట్టిన మౌలిక వసతులను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. మనఊరు–మనబడి కార్యక్రమం దేశానికే ఆదర్శమన్నారు. ఇక ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. అనంతరం పాఠశాలలో అధునాతన తరగతి గదులను ప్రారంభించి విద్యార్థులతో డిజిటల్ పాఠాలను వీక్షించారు.

మన ఊరు–మన బడిలో భాగంగా జిల్లా వ్యాప్తంగా మొదటి విడతలో 265 పాఠశాలలను ఎంపిక చేసి రూ.82కోట్లు కేటాయించారని డీఈవో రవీందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఖానాపూర్ నియోజకవర్గంలో మొదటి విడతలో 52 పాఠశాలలను ఎంపిక చేసి రూ.14 కోట్లు కేటాయించగా 21 పాఠశాలల్లో వసతుల కల్పన పూర్తయినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ సింగరి కిషన్, సర్పంచ్ రాజమణి, వైస్ ఎంపీపీ రాజునాయక్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయుడు కోట వేణు, బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఐలయ్యయాదవ్, రాజనర్సయ్య, నాయకులు పాల్గొన్నారు.

పంచాయతీలకు అవార్డులు

దిలావర్‌పూర్: జాతీయ పంచాయతీ పురస్కారాల్లో భాగంగా పారిశుధ్యంతోపాటు వివిధ రంగాల్లో మండలంలోని పలు గ్రామపంచాయతీలు, కార్మికులకు అవార్డులు ప్రదానం చేశారు. దిలావర్‌పూర్ రైతువేదికలో గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో దిలావర్‌పూర్, గుండంపల్లి, సముందర్‌పల్లి, న్యూలోలం, సిర్గాపూర్, బన్సపల్లి, సాంగ్వి, కంజర్, కాల్వ, కాల్వతండా, మాడేగాం గ్రామాలు ఎంపికవగా సర్పంచ్‌లకు ఎంపీపీ అక్షర అనిల్, జెడ్పీటీసీ తక్కల రమణారెడ్డి, డీపీఓ శ్రీలత అవార్డులు అందజేశారు. అలాగే జిల్లా స్థాయిలో ఎంపికైన న్యూలోలం, బన్సపల్లి, గుండంపల్లి, సముందర్‌పల్లి, కాల్వ గ్రామాల సర్పంచ్‌లు ఈనెల 25న అవార్డులను స్వీకరించనున్నారు. ఇందులో ఎంపీడీఓ మోహన్‌రెడ్డి, తహసీల్దార్ కరీం, ఎంపీఓ అజీజ్ ఖాన్, కార్యదర్శులు, సర్పంచ్‌లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల నిరసన

దస్తురాబాద్: కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీకి జైలుశిక్ష విధించడంపై గురువారం ఆ పార్టీ ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని గాంధీ విగ్రహం ఎదుట నల్ల రిబ్బనులతో నిరసన దీక్ష చేపట్టారు. ఈసందర్భంగా కాంగ్రెస్ ఏఐసీసీ రీసెర్చ్ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర కోఆర్డినేటర్ వినోద్‌నాయక్ మాట్లాడారు. నిరసనలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు మల్లేశ్, మధుగౌడ్, అంజిత్, సంతోశ్, హరీశ్, సజ్జు, రియాజ్, శంకర్, రంజిత్, రాజశేఖర్, ప్రేమ్‌సాగర్, సురేందర్, వెంకటస్వామి, శేఖర్, శ్రీనుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

'ఖానాపూర్ ప్రాజెక్టులోనే కొనసాగించాలి'



మాట్లాడుతున్న రాజేశ్

ఖానాపూర్: 20 ఏళ్లుగా ఖానాపూర్ ఐసీడీఎస్ ప్రాజెక్టులో ఉన్న మామడ మండలాన్ని ఒకరిద్దరి స్వలాభం కోసం నిర్మల్ ప్రాజెక్టుకు మార్చాలని చూడటం సరికాదని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు సునారికారి రాజేష్ అన్నారు. గురువారం ఖానాపూర్ పట్టణంలో మామడ మండలంలోని అంగన్‌వాడీ టీచర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. మామడ నుంచి ఖానాపూర్‌కు 10కిలోమీటర్ల దూరం ఉందని, నిర్మల్‌కు మార్చడం ద్వారా అది 20 కిలోమీటర్లకు పెరుగుతుందన్నారు. మామడ మండలంలోని 59 సెంటర్లకు గాను 50కి పైగా సెంటర్ల టీచర్లంతా ఖానాపూర్‌లోనే కొనసాగించాలని కోరుతున్నారని అన్నారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా కోశాధికారి దుర్గం లింగన్న, అంగన్‌వాడీ టీచర్లు వనజ, సువర్ణ, సుభద్ర, సాయిప్రియ, విజయలక్ష్మి, మణెమ్మ, లక్ష్మి తదితరులు ఉన్నారు.

క్షయపై అవగాహన

ఖానాపూర్: పట్టణంలోని ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు గురువారం క్షయ వ్యాధిపై అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ నగేశ్ బాబు, ఎస్‌టీఎస్ వేణుగోపాలకృష్ణ, ఐసీటీసీ కౌన్సిలర్ రాంచందర్, శైలజ ఉన్నారు.

పంటలకు పరిహారం చెల్లించాలి



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నిర్మల్‌రూరల్: జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంటలకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్‌లో కలెక్టర్ వరుణ్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షుడు ముత్యంరెడ్డి మాట్లాడారు. ప్రధానంగా మిర్చి, మొక్కజొన్న, వరి, పండ్ల తోటలు పూర్తిగా దెబ్బతిన్నాయని..ప్రభుత్వం వెంటనే సర్వే చేసి, నష్టపరిహారం చెల్లించాలని కోరారు. నష్టపోయిన పంటలకు ఎకరాకు రూ.50 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏలేటి లింగారెడ్డి, సామ రాజేశ్వర్‌రెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు రాచకొండ సాగర్, కిసాన్ మోర్చా మామడ మండల అధ్యక్షులు అశోక్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి ఐఎఫ్‌టీయూ రాష్ట్ర మహాసభలు

భైంసాటౌన్: కార్మికుల హక్కుల సాధన కోసం ఈనెల 25, 26, 27 తేదీల్లో మంచిర్యాలలో చేపట్టే ఐఎఫ్‌టీయూ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.హరిత కోరారు. ఈ మేరకు భైంసాలో మహాసభలకు సంబంధించిన పోస్టర్లను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీడీ కార్మికుల పాలిటశాపంగా మారిన కోప్టా చట్టం రద్దు చేయడంతోపాటు బీడీ కార్మికులందరికీ జీవనభృతి అందించాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం, రాష్ట్రంలోని కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. తరతరాలుగా పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను ప్రభుత్వాలు తుంగలో తొక్కుతున్నాయని ఆరోపించారు. వాటిని తిరిగి సాధించుకునేందుకు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

అటెన్షన్ ప్లీజ్.. కల్వర్టు వద్ద మరమ్మతులెప్పుడో



తానూరు: తానూరు–భైంసా ఎక్స్‌రోడ్డు నుంచి ఉమ్రి(కే) గ్రామానికి వెళ్లే మార్గంలో రోడ్డు కల్వర్టు వద్ద కోతకు గురై ప్రమాదకరంగా మారింది. దీంతో రాకపోకలు సాగించేందుకు వాహనదారులు భయాందోళన చెందుతున్నారు. అధికారులకు విన్నవించినా పట్టించుకోడం లేదని...కోతకు గురైన రోడ్డుకు మరమ్మతులు చేసి సమస్య పరిష్కరించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

ప్రశ్నించాల్సిన అధికారి: జగదీశ్, పీఆర్ ఏఈ, ఫోన్: 91008 53882

ఈరోజు

వారసంత వేలం

ముథోల్: మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్రతి గురువారం నిర్వహించే వార సంత వేలంపాటను శుక్రవారం నిర్వహించనున్నట్లు ఈవో పవన్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఉదయం 10 గంటలకు వేలంపాట నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఆసక్తి కలవారు రూ.10వేల ధారవత్తు జమ చేసి వేలంపాటలో పాల్గొనాలని కోరారు. వేలం దక్కించుకున్న వారు మొత్తంలో సగం చెల్లించి మిగతా సొమ్మును 24 గంటల్లోగా చెల్లించాలన్నారు.

గ్రామసభలు

ఖానాపూర్: ఉపాధి పనులపై గ్రామాల్లో జరుగుతున్న సామాజిక తనిఖీపై ఈనెల 24 నుంచి 26వరకు గ్రామసభలు ఉంటాయని ఎంపీడీవో మల్లేశ్, ఎంపీఓ చంద్రశేఖర్ తెలిపారు. ఈనెల 24న మేడంపల్లిలో, 25న కొత్తపేట్, ఇక్బాల్‌పూర్, అడవిసారంగాపూర్, కొలాంగూడ, దేశ్యానాయక్ తండా, దిలావర్‌పూర్, సేవ్యానాయక్ తండా, 26న రాజురా, గోసంపల్లె, సుర్జాపూర్, తర్లపాడ్, పాత ఎల్లాపూర్, బావాపూర్(ఆర్), బీర్నంది, ఎర్వచింతల్, కొత్త తర్లపాడ్, సత్తనపల్లి, బాదనకుర్తి, గోడలపంపు, బావాపూర్(కె), లింగాపూర్, మస్కాపూర్, బిలియానాయక్ తండాలో ఉంటాయని తెలిపారు.

ఆలయ వార్షికోత్సవం

పెంబి: మండల కేంద్రంలోని శ్రీహరిహర దేవస్థాన ఆలయ 15వ వార్షికోత్సవం శుక్రవారం నుంచి మూడు రోజులు వైభవంగా నిర్వహించనున్నారు. మండల ప్రజలు విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

పొదుపు అలవర్చుకోవాలి

భైంసా: ప్రతి ఒక్కరూ నెలనెలా సంపాదనలో కొంత పొదుపు చేయడం అలవర్చుకోవాలని భైంసా పోస్టల్ ఇన్‌స్పెక్టర్ సుస్మిత బెనర్జీ అన్నారు. భైంసా డివిజన్‌లో పోస్టల్ శాఖ సిబ్బందితో కలిసి గురువారం ప్రజల వద్దకు వెళ్లారు. పోస్టల్ పథకాలను వివరించారు. పోస్టల్ శాఖ అందిస్తున్న పథకాలు, చెల్లిస్తున్న బోనస్ తదితర విషయాలను తెలియజేశారు. ఆడపిల్ల పేరిట ప్రతీ కుటుంబం సుకన్య సమృద్ధి యోజన ఖాతా తెరిచి నెలనెలా డబ్బులు జమ చేసుకోవాలని సూచించారు. ప్రతినెలా రూ.వంద నుంచి వెయ్యి వరకు ఆర్‌డీ ఖాతా తెరిచి అందులో జమ చేసుకుంటే వడ్డీ కలిపి వస్తుందని తెలిపారు. పోస్టల్ శాఖలో పీఎల్ఐ, ఆర్‌పీఎల్ఐలో బీమా చేసుకోవాలని భైంసా పోస్టల్ మేల్ ఓవర్సీస్ నరేశ్ అన్నారు. ముథోల్, భైంసాలో వేర్వేరుగా పోస్టల్ శాఖ సిబ్బందితో కలిసి ప్రజల్లోకి వెళ్లారు. పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీలతో కలిగే ప్రయోజనాలను వివరించారు. ఇతర వివరాలకు గ్రామాల్లోని పోస్టాఫీసుల్లో వెళ్లి అక్కడి బ్రాంచ్ పోస్టు మాస్టర్‌ను సంప్రదించాలని సూచించారు.

ఉగాది సంబురాలు

ఖానాపూర్: మండలంలోని బావాపూర్(కె) గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో గురువారం ఉగాది సంబురాలు నిర్వహించారు. ఉపాధ్యాయులు ఉగాది పచ్చడి చేసి విద్యార్థులకు అందించారు. ఉపాధ్యాయులు సుజాత, లక్ష్మణ్ ఉన్నారు.

పరీక్ష కేంద్రాల తనిఖీ

ఖానాపూర్: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలతోపాటు ఏఆర్ఎస్ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్ పరీక్ష కేంద్రాలను గురువారం ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం అధికారులు తనిఖీ చేశారు. తనిఖీ బృందం సభ్యుడు రామారావు ఆధ్వర్యంలో అధికారులు రజిత, ప్రశాంత్, రమేశ్ నాయక్, హమీద్, సంజీవ్ తనిఖీలు చేశారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

ఖానాపూర్: మండలంలోని దిలావర్‌పూర్ గ్రామంలో ఉపాధి నిధులు రూ.ఐదు లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను గురువారం సర్పంచ్ మిరియాల హరిత ప్రారంభించారు. ప్రతాప్‌రావు, గుగ్గిల్ల సంతోశ్‌గౌడ్, కార్యదర్శి మహేందర్, కారోబార్ పోశెట్టి తదితరులు ఉన్నారు.

ముథోల్: మండలంలోని రాంటెక్ గ్రామంలో గురువారం సర్పంచ్ వచ్చలబాయి ఉపాధి నిధులు రూ.ఐదు లక్షలతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. భుజంగ్‌రావుపటేల్, తదితరులు ఉన్నారు.

భైంసారూరల్: మండలంలోని మాంజ్రి గ్రామంలో గురువారం రూ.13లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు పనులకు సర్పంచ్ హన్మాండ్లు భూమిపూజ చేశారు. మీరజ్, మహేశ్, తదితరులు ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

తహసీల్దార్‌కు సన్మానం

ముథోల్: ఇటీవల నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన తుకారాంను గురువారం మండల కేంద్రానికి చెందిన బోగడవాకట్టు మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు రోళ్ల రమేశ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. వీడీసీ సభ్యులు భూమన్న, పెద్ద కాపులు గణపతి, బాలాజీ, గంగాధర్, శంకర్, లక్ష్మన్, పోశెట్టి, భూమన్న ఉన్నారు.

పరామర్శ

నర్సాపూర్(జి):మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన సక్కరి ముత్యం తల్లి ఇటీవల మరణించింది. విషయం తెలుసుకున్న మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. వారి వెంట కొండ్ర రమేశ్, జీవన్‌రావు, బర్కుంట గంగారాం, రవి, నారాయణ ఉన్నారు.

తాండ్రలో..

మామడ: మండలంలోని తాండ్ర గ్రామానికి చెందిన బీజేపీ ఎస్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ నర్సయ్య తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. గురువారం బీజేపీ నాయకులు నర్సయ్యను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. మల్లిఖార్జున్‌రెడ్డి, శ్రావన్‌రెడ్డి, ఏలేటి లింగారెడ్డి, నాయుడు మురళీధర్, లింగన్న, అశోక్ ఉన్నారు.

ఎమ్మెల్యే పర్యటన

కుంటాల: కుంటాలకు చెందిన గజేందర్‌కు ఇటీవల వివాహం జరగగా దంపతులను గురువారం ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి ఆశీర్వదించారు. అనంతరం ఇటీవల దొనికేన రాములు, అరిగేల గజ్జారాం అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట సర్పంచ్ సమత, బీఆర్ఎస్ మండల కన్వీనర్ పడకంటి దత్తాత్రి, సింగిల్‌విండో చైర్మన్ సట్ల గజ్జారాం తదితరులు ఉన్నారు.

సాయిబాబా ఆలయంలో పూజలు

కుంటాల: మండలంలోని కల్లూర్ సాయిబాబా ఆలయంలో గురువారం భక్తుల సందడి కనిపించింది. భైంసా, నర్సాపూర్(జి), లోకేశ్వరం, దిలావర్‌పూర్, కుంటాల గ్రామాల మహిళలు పాదయాత్రగా ఆలయానికి చేరుకున్నారు. బాబాను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

చెక్కు అందించిన ఎమ్మెల్యే

భైంసారూరల్: లోకేశ్వరం మండలం పుస్పూర్ గ్రామానికి చెందిన నర్సన్నకు సీఎం సహాయనిధి నుంచి రూ.20 వేల విలువైన చెక్కు మంజూరైంది. ఈ మేరకు గురువారం దేగాంలోని తన నివాసంలో బాధిత కుటుంబీకులకు ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి చెక్కు అందించారు. మోహన్, లక్ష్మణ్, జగన్, తదితరులు పాల్గొన్నారు.

'కంటివెలుగు' ప్రారంభం

తానూరు: మండలంలోని ఝరి(బి) గ్రామంలో కంటివెలుగు వైద్య శిబిరాన్ని సర్పంచ్ మేకల రమ ప్రారంభించారు. 18 ఏళ్లు నిండిన వారందరికీ కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి కంటి అద్దాలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాశీనాథ్, తదితరులు ఉన్నారు.